సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 21 ఆగస్టు 2024 | పేజీలు 9

# విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు



**కర్ణాటక కల్తీ మద్యంతో మద్యం ప్రియుల గుండెకు తూట్లు**

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ**

**కనిపించని మద్యం నిరోధక శాఖ**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా వ్యాప్తంగా బెల్టు దుకాణాలలో కల్తీ మద్యంతో పాటు ప్రభుత్వ దుకాణాల్లో విక్రయించే అధిక రేట్లకు సంబంధించిన మద్యం విక్రయాలు అధికమవుతుంది. ప్రభుత్వ దుకాణాల్లో మద్యం విక్రయాలకు నిర్ణీత సమయాన్ని కుదించడంతో ఆ సమయాల్లో మద్యాన్ని సేవించే మద్యం ప్రియులు ఎలాగైనా మద్యాన్ని తాగడం కోసం కల్తీ

మిగతా 2లో

## రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతానికి చర్యలు చేపట్టండి

**ఎఫ్‌పీఓల బలోపేతానికి త్వరలో శిక్షణ**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

జిల్లాలో రైతు ఉత్పత్తి దారుల సంస్థల బలోపేతంకు చర్యలు చేపట్టాలని సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు సంబంధించిన జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయడానికి వారిని ప్రోత్సహించడానికి మెరుగైన సాంకేతికత, క్రెడిట్ మరియు మార్కెటింగ్ సౌకర్యం తదితర సౌకర్యాల నిమిత్తం సన్న, చిన్నకారు రైతులు ఎఫ్‌పిఓలలో భాగస్వామ్యం కావడం ద్వారా సత్ఫలితాలు పొందవచ్చునన్నారు. ఆర్థిక బలాన్ని, మార్కెట్ అనుసంధానాన్ని పెంపొందించుకోవడానికి ఎస్‌పిఓలు దోహదపడతా యన్నారు. ప్రస్తుతం జిల్లాలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వివిధ సంస్థల ఆధ్వర్యంలో 17ఎఫ్‌పీఓలు పని చేయడంలో భాగంగా కేవలం ఎరువుల పంపిణీనే కాకుండా రైతులు పండించే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంపై త్వరలో

మిగతా 2లో

## పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్ళాలి

**తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



## ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

**జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**

వివరాలు 8లో...




## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### రెండవ పట్టణ సీఐ నెట్టి కంటయ్య

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలు కారాదని రెండవ పట్టణ సీఐ నెట్టి కంటయ్య తెలిపారు. మంగళ వారం నగరంలోని స్థానిక సంత పేట నందు గల బృందవన్ స్కూల్ నందు వంద మంది విద్యార్థులకు మత్తు పదార్థాలపై సీఐ నెట్టి కంటయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి బృందావన్ విద్యాసంస్థ కరస్పాండెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా సీఐ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉందని, నేటి బాలలే రేపటి పౌరులని యువత చెడు వ్యసనాలకు బానిసలైతే, వారి భవిష్యత్తుతో పాటు, కుటుంబ వ్యవస్థ, దేశ పురోగభివృద్ధి కుంటుపడుతుందని విద్యార్థులు వారి తల్లి దండ్రుల కళలను, ఆశయాలను నెరవేర్చే దిశగాదృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజనల జోలికొస్తే ఊరుకోం

### గిరిజనులకు న్యాయం చేయాలంటూ వినతి... మరోసారి రిపీటైన జై భీమ్ సినిమా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కానూరు గ్రామంలో ఉన్న గిరిజన ప్రాంత ప్రజల జోలికి వస్తే ఊరుకొనేది లేదని సిపిఎం కార్యదర్శి ముకుందా అన్నారు. గత మూడు రోజుల ముందు జైభీమ్ సినిమాలాగ గిరిజనులకు జరిగిన దాడులను ఆయన ఖండించారు. మండల కేంద్రమైన పెళ్లకూరు తహ సీల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనుల కు న్యాయం చేయాలని వారు నిరసన తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ మండ లంలోని శిరసనంబేడు రాజుపాలెం గ్రామానికి చెందిన ఓ ఇటుక బట్టీ యజమాని కేవలం తీసుకున్న అప్పు చెల్లించ లేదని గిరిజనుడి అర్ధ రాత్రిలో ఇంటికి తీసుకెళ్లి తిండి తిప్పలు లేకుండా కట్టేసి కొట్టడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మకంగా ఆ యజమాని పని కల్పిస్తామని చెప్పి గిరిజనులను తీసుకెళ్లి మహిళలను చిత్రహింసలు పెట్టడం, మద్యం సేవించి వచ్చి వారిని అసభ్యకరంగా నానా బూతులు మాట్లాడటం,వారం రోజులగా తిండి తిప్పలు లేకుండా వారి కడుపులు మాడ్చటం ఏమిటని, ప్రజాస్వామ్యం, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఏమైందని వారు మండిపడ్డారు. అనంతరం స్థానిక తహసీల్దార్ ద్వారకనాద్‌రెడ్డికి గిరిజనులకు న్యాయం చేయాలంటూ వినతి పత్రం అందించారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారు కోరారు.



## భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించుకోవాలని నేడు జరుగు భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కొత్తపల్లి మణి పిలుపునివ్వడం జరిగింది మాలకులానికి, మాల జాతికి, జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ భారత్ బంద్ నిర్వహిస్తున్నామని కావున అందుకు మద్దతుగా మండలంలోని విద్యా సంస్థలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ప్రజలు అందరూ, వాహన యజమానులు, ఆర్టీసీ బస్సులు బంద్ కు సహకరించాలని కోరుచున్నాము. ఈ బందుకు వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు మద్దతిస్తున్నాయని కావున ఈ బందుకు అందరు సహకరిం చాల్సిందిగా అదే విధంగా ఈ బందులో మాల యువతి యువకులు విద్యార్థులు మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యల్లకుంట్ల శివకుమార్, మాలమహానాడు మండల ఉపాధ్యక్షులు నాయునివారి పల్లి రాము, కూరపర్తి ఈశ్వర్, రెడ్డి ప్రసాద్, విజయ్ కుమార్, వాటర్ వాష్ మణి, మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జ్ కృపామణి పాల్గొన్నారు.

## సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు పంపిణీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం కోగిలేరు గ్రామ సచివాలయంలో రైతులకు సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం మంజూరు చేసిన విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ధరలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో జొన్న,మొక్కజొన్న విత్తనాలతో పాటు యూరియా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ మేరకు ప్రభుత్వం నిర్దేశించిన సబ్సిడీ ధరలతో రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. జొన్న, మొక్కజొన్న విత్తనాలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేయాలని అలాగే పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెరికల్చర్ అధికారి నరేష్, వెల్ఫేర్ అధికారి నజీర్ భాష, వెటర్నరీ అసిస్టెంట్ రెడ్డి కుమార్, మాజీ సర్పంచ్ శివయ్య, నాయకులు నాగేశ్వరరావు, వెంకటరమణ, నాదముని, విజ యేంద్ర, పరమేశ్వర, శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం, విజయ్ పాల్గొన్నారు.



## విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు

(మొదటిపేజీ తరువాయి)

మద్యం బారినబడి తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. కల్తీ మద్యాన్ని జిల్లా వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ విక్రయించడంతో కల్తీ బారిన గుండెను రంద్రం చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ప్రియులకు నాణ్యమైన మద్యాన్ని విక్రయించాలని అందు కోసం మద్యపాన ప్రియులకు మంచి బ్రాండ్లను ఎంపిక చేసి సెప్టెంబర్ నెల నుండి విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. అయితే ప్రభుత్వ నిర్ణయం మద్యపాన సేవికులకు కొంతమేరకు ఊరట కలిగించనున్నాయి. మరోపక్క గత ప్రభుత్వ వైఫల్యంతో ప్రభుత్వం మద్యపాన దుకాణాలలో కల్తీ మందులు అధికంగా విక్రయాలు జరిగాయి. రాష్ట్రంలో ఎప్పుడు మద్యపాన సేవకులు సేవించని వివిధ రకాల బ్రాండ్లను ప్రభుత్వ దుకాణాల్లో విక్రయించడంతో గతిలేక మద్యపాన ప్రియులు సేవించడం జరుగుతోంది దీంతో చాలామంది మద్యపాన ప్రియులు తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకుని ఆసుపత్రుల పాలైన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. కేవలం తమ స్వా లాభం కోసం అప్పటి ప్రజాప్రతినిధులు నాసిరక బ్రాండ్లను విక్రయించి వేల కోట్ల రూపాయలను దండుకున్నారు. అయితే ప్రభుత్వ మారిన మద్యపాన ప్రియులు మాత్రం తాగడం మానరు కనుక నేటికీ గత ప్రభుత్వం లో లభించిన మధ్యమే లభిస్తుందడంతో ఇప్పటికీ ఆ మద్యపానాన్ని సేవిస్తున్నారు. మద్యపాన దుకాణాల్లో నాసిరక బ్రాండ్ లభిస్తుందడం మరోపక్క మద్యం దుకాణాలు ఏర్పడిన ప్రదేశాల్లో బెల్ట్ దుకాణాలు అధికమై విచ్చలవిడిగా నాశికరమైన బ్రాండ్లతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నాసిరక మద్యపానాన్ని మద్యం ప్రియులకు విక్రయిస్తున్నారు. బెల్ట్ దుకాణాలు నాసిరక మద్యపాన విక్రయాలపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఈ విక్రయాలు అధికమైపోతు న్నాయి. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వానికి సంబంధించి 113 దుకాణాలలో 10 బార్ల ద్వారా మద్యాన్ని విక్రయిస్తున్నారు. ప్రభుత్వ దుకాణాల్లో విక్రయిస్తున్న విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించ సమయాన్ని విధించింది దీంతో మద్యం సేవించే వ్యక్తులు నిర్ణయిత సమయంలోగా వెళితే ప్రభుత్వ దుకాణాల్లో మద్యం దొరుకుతుంది ఆ సమయం దాటిన తర్వాత తమకు కావలసిన మద్యం లభించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణానికి సమీపంలో విచ్చలవిడిగా ఏర్పడిన బెల్టుషాపుల ద్వారా కల్తీ మందులను కొనుగోలు చేసి కల్తీ మందులను సేవిస్తున్నారు. బెల్ట్ దుకాణాలు విచ్చలవిడిగా కనిపిస్తున్న శాఖ అధికారులు బెల్ట్ దుకాణా లపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో వీరి ఆగడాలు జిల్లా వ్యాప్తంగా అధికమై కల్తీ విక్రయాలు అధికమవుతుంది అంతేకాకుండా అనధికార ధరలను నిర్ణయించి మద్యపాన ప్రియుల జోగులకు చిల్లు పెడుతూ అందిన కాడికి అందినంత దోచుకు తినడమే కాకుండా ఆ కల్తీ మందుల ద్వారా మద్యపాన ప్రియుల గుండెకు చిల్లు పెడుతూ వారి కుటుంబ సభ్యులను నడివీధి పాలు చేస్తున్నారు.

అలాగే చిత్తూరు జిల్లా కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు సరిహద్దులో ఉండడంతో ఈ బెల్టు షాపు ఇలా నిర్వాహకులకు ఓ వరంలా మారి ఆ రాష్ట్రాల నుండి కూడా అత్యంత నాసికమైన మద్యంను తీసుకువచ్చి జిల్లాలోని మద్యపాన ప్రియులకు తమ బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే సమయం భావంతో సంబంధం లేకుండా 24 గంటలు ఈ బెల్ట్ షాపులో మద్యపానం లభిస్తుంది చిన్నాచితకా పనులు చేసుకునే కూలీలు సైతం తక్కువ ధరలకు ఎక్కువ కల్తీ కలిగిన మందు లభించునడంతో తెలిసే దాని బారినపడి తమ జీవితాన్ని బూడిదపాలు చేసుకుంటున్నారు. మరోపక్క ఇతర రాష్ట్రాల నుండి తీసుకొస్తున్న నాసిరక బ్రాండ్లను కొంతమంది తమ పలుకు బడితో కొన్ని ప్రభుత్వ దుకాణాల్లో ఉంచి దర్జాగా దోచుకుంటున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ దుకాణాల్లో ఈ విధంగా అక్రమంగా విక్రయిస్తున్న మద్యం ద్వారా రోజుకు లక్షల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందడం తో అందులో నుంచి కొంత ఆదాయాన్ని సంబంధిత శాఖ లోని కొంతమంది అధికారులకు వాటా ఇస్తుండడంతో వారు ఇలాంటి విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనించదగ్గ విషయం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టు దుకాణాలపై చర్యలు తీసుకోవడంతో పాటు నాసి రకమైన కల్తీ మందులను విక్రయిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## 33 ఎకరాల భూమికి బౌండరీ ఏర్పాటు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే ఎన్.అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ బృందం నాగ మంగళం, కేటిల్ ఫారం వద్దగల ఎస్ వి వి యు సంబంధించిన 33 ఎకరాల భూమిని రీసర్వే ద్వారా బౌండరీలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుటకు గంగవరం మండల తాసిల్దార్ జి యల్ శివకుమార్, మండల సర్వేయర్ కే. రవి, మార్కెటింగ్ శాఖ డి ఈ ఈ హరి నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వి. సంజీవ్ కుమార్ వీరందరూ కలసి అక్కడ ఉన్న భూమిని పరిశీలించి బౌండరీలు ఫిక్స్ చేశారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వారు కె. జ్ఞానాంబ, ఆర్.భార్గవ్, పి.లోకేష్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



## రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతానికి చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలకు సంబంధించిన అవగాహన ను ఎఫ్‌పిఓలకు ఈ శిక్షణ కార్యక్రమాలలో అందించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్‌పిఓలు ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించేందుకు అవసరమైన బ్యాంకు సాయం నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో పాలు, కూరగాయలు, మామిడి తో పాటు ఉద్యానవన పంటల సాగు వాటికి మార్కెటింగ్ సౌకర్యంపై ఎఫ్‌పిఓలు దృష్టి సారించడం ద్వారా రైతులకు మరింత లాభం చేకూరు తుందని, జిల్లాలో ప్రస్తుతం ఉన్న కోల్డ్ స్టోరేజీలలో పండిం చిన పంట ఉత్పత్తులను స్టోర్ చేసేందుకు వినియోగించు కోవాలని తెలిపారు. ఎఫ్‌పిఓల పరిధిలో లైసెన్సులు మంజూరు కు సంబంధించి పెండింగ్ ఉంచరాదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలో గల 17 ఎఫ్‌పిఓలు ప్రస్తుతం వారు చేస్తున్న కార్యకలాపాలు, నాబార్డ్ నుండి పొందిన ఆర్థిక సాయం తదితర అంశాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ,నాబార్డ్ ఏజిఎం సునీల్ కుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ,డాక్టర్ ప్రభాకర్, ఎఫ్‌పిఓలు పాల్గొన్నారు.



## అమ్మఒడి సేవలను అభినందించిన కమ్మపల్లి గ్రామస్తులు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** అందరూ ఉన్నా అనాథగా మారిన రామక్కకు అండగా అమ్మఒడి తిరుపతి జిల్లా, రామచంద్రాపురం, మండలం, కమ్మపల్లి గ్రామం రామక్క 85సం, ఈమె భర్త పేరు లేట్ గుర్రం సుబ్బరామనాయుడు, వీరికి ఒక కుమారుడు గుబ్బం సుధాకర్‌నాయుడు ఉన్నాడు. ఇతను కన్నతల్లిని 30సంవత్సరాలకు, ముందు ఇంటినుంచి, తరిమేయడంతో కుమార్తె వద్ద కొన్ని సంవత్సరాలు, మనవరాలి వద్ద, కొన్ని సంవత్సరాలు, ఉన్నది, మనవరాలు గ్రామస్తుల సహకారంతో అమ్మఒడికి సమాచారం ఇవ్వగా వెంటనే అమ్మఒడి బృందం చెరుకూరి పద్మనాభ నాయుడు, టెన్లా ప్రకాష్, చండీ ప్రభా, హుస్సేన్, వాసు, సరోజమ్మ, సఫీనా అమ్మఒడికి తీసుకొచ్చారు.



## పాల రైతులకు అండగా శ్రీజ పాల కేంద్రం

**దామల చెరువు, మేజర్‌న్యూస్:** పాల ఉత్పత్తిదారులకు నష్టపోకుండా ప్రతి పాల రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీజ. ఈరోజు దామల చెరువు మొగరాల గ్రామంలో పాల రైతులకు బోనస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ పాల క్యాన్లు పంపిణీ చేశారు. జోనల్ మేనేజర్ లింగారావు మాట్లాడుతూ పశుఆరోగ్య పథకం ద్వారా పాల రైతులకు మంచి నైపుణ్యం పెంపొందించాలని సూచించారు. పశువుల సరైన సమయంలో పశుగ్రాసం అందేలా చూడాలని రైతులకు సూచించారు. పశువులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే పశువైద్యశాలకు తీసుకువెళ్లాలని వైద్యం అందించాలని రైతులకు తెలిపారు .ప్రతి పాల ఉత్పత్తిదారుడు ఆర్థికంగా ఎదగాలి అనే గొప్ప ఆలోచనలతో శ్రీజ ప్రారంభించడం జరిగిందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రైతులను కోరారు. పశువులకు శ్రీజ సంస్థ ద్వారా మందులను అందుబాటులో ఉంచుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి లింగారావు, ఏవో ప్రకాష్, బాలాజీ, ఏరియా డిపార్ట్మెంట్ నిరోషా, దామల చెరువు ఫీల్డ్ అసిస్టెంట్ నిత్యానంద రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## లారీ ఢీకొని నిప్పో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

**తడ, మేజర్‌న్యూస్:** తడ పట్టణంలో జాతీయ రహదారిపై చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్లే టి.ఎన్ 12 ఏయల్ 5252 నంబర్ గల ఐచర్ లారీ నిప్పో కంపెనీలో కాంట్రాక్టర్ కూలీగా పనిచేస్తున్న వద్దండి విజయ తడ పట్టణం నుండి పాలు తీసుకొని సైకిల్ పై తన ఇంటికి వెళుతున్న సమయంలో వెనక నుండి లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని నిప్పో కంపెనీ అంబులెన్స్‌లో ఎన్నిటికేర్ హాస్పిటల్ కు తరలించారు అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో తమిళనాడు లోని రెడ్ హిల్స్ ప్రాంతంలో ఉన్న శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స కోసం తరలించారు అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉందన్న డాక్టర్లు చెన్నై స్టాన్లీ హాస్పిటల్లోకి తీసుకెళ్లారు అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.నరసింహారావు తెలిపారు.



## జీఓ నెంబర్ 117 రద్దు చేయాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మంగళవారం చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత విద్యా వ్యవస్థలో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను జిఓ నెంబర్ 117 రద్దు చేశాకే చేపట్టాలని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కలిసి జిల్లా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనంను ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకే ఇవ్వాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు అన్నీ విషయాలను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు నివేదిస్తానని, శాసనసభలో ప్రస్తావిస్తానని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, నాయకులు జగదీష్, వేణు అఫ్జాల్, లక్ష్మీపతి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## నిర్లక్ష్యంగా తడ పోస్టాఫీస్ సిబ్బంది పనితీరు

**పోస్ట్ ఆఫీస్‌కు వచ్చిన పోస్ట్ కవర్లను రోడ్డుపై పడేసిన సిబ్బంది**

**సిబ్బంది పనితీరుపై ప్రజలు ఆగ్రహం**



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని తపాలా కార్యాలయ సిబ్బంది రోజురోజుకీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాలు మేరకు తడ పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ ఆఫీస్ వచ్చినటువంటి ఏటీఎం కార్డులు, పోస్ట్ కార్డులు, ఎన్వలప్ కవర్లు సంబంధిత వ్యక్తికి డెలివరీ చేయకుండా రోడ్డున పడేస్తున్నారని పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పనితీరుకి అద్దం పడుతోందని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తడ కుప్పం గ్రామ దేవాలయం వద్ద కుప్పలుగా పోస్ట్‌కవర్లో ఏటీఎం కార్డులు రోడ్డు పక్కన పడి ఉన్న వాటిని చూసి గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ముఖ్యమైన బ్యాంకు ఏటిఎంలు, చెక్ బుక్‌లు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు, ఇతర సంస్థల(బంగారం) గడువు నోటీసులు, ఉద్యోగం కోసం వచ్చిన కాల్ లెటర్స్ ఉండటం గమనార్హం. ఇవన్నీ కనీసం 30, 40 రోజులకు ముందు డెలివరీ కావాలసినవి ఆ కవర్లు సంబంధిత వ్యక్తికి ఎవరు చేరుస్తారు, కలిగిన నష్టాన్ని ఎవరు తీరుస్తారు ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి వచ్చిన పోస్ట్‌కవర్ ఇలా దిబ్బలో కాకుండా నేరుగా సంబంధిత వ్యక్తికి చేర్చాలని ఇలా పడేసిన సిబ్బందిపై విచారణ చేపట్టి తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కాశీవిశ్వేశ్వర స్వామి భూములు బహిరంగ వేలం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గోసల కురప్పల్లిలో వెలసిన కాశీవిశ్వేశ్వర స్వామి వారి భూములను గురువారం వేలం వేయనున్నట్లు గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కె.కమలాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి భూముల వేలం పాటలో పాల్గొనదలచిన వారు వెయ్యి రూపాయలు ధరావత్తు చెల్లించి భహిరంగ వేలంలో పాల్గొనవచ్చును.వేలం పూర్తైన వెంటనే ఒక సంవత్సర కాలానికి గుత్త చెల్లించవలయును. దేవస్థానమునకు పాత బకాయిలు ఉన్నవారు వేలంలో పాల్గొనరాదని, ఈ వేలం మూడు సంవత్సరాల కాలపరిమితి ఉంటుంది. అనగా 2024–25, 2025–26, 2026–27 వరకు గుత్తకు ఇవ్వబడును. హెచ్చు పాటదారునికి తప్ప మిగతావారికి ధరావత్తు వాపసు ఇవ్వబడును. భూములు ప్రస్తుతం ఉన్నపరిస్థితులలో అలాగే గుత్తకు ఇవ్వబడును. హెచ్చుతగ్గులు ఉండవచ్చును. ఏ కారణం చేతనైనా ఈ వేలం పాటను నిలుపు దల చేయడం, వాయిదా వేయడం వంటి హక్కులను దేవాదాయ శాఖ కల్గిఉంటుందని ఆయన అన్నారు.

వేలం వేయబడే భూములు వివరాలు సర్వే నెంబర్ 70/6 నందు 0.65 సెంట్ల తరి, 152/1 నందు 3.32 సెంట్ల ఖుష్కి,156/4 నందు 11.00 ఎకరాల ఖుష్కి, 406/13 నందు 1.35 సెంట్ల తరి గడ్డంవారిపల్లికి చెందినది. ఉన్నాయని కావున వేలంలో పాల్గొనదలచిన వారు గురువారం 22-08-2024న ఉదయం పది గంటలకు కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయం వద్దకు రావాలన్నారు.

## పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 431రోజు అన్న క్యాంటీన్ నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండలం మాజీ జడ్పిటిసి బాలాజీ నాయుడు చిన్న కుమారుడు పాతపాటి శ్రీనాథ్ నాయుడు జన్మదిన సందర్భంగా అన్న క్యాంటీన్ నందు భోజన సౌకర్యం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకుల మధ్య అన్నా క్యాంటీన్ ను 431 రోజు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడు ఆకలిని గుర్తించి ఎన్టీఆర్ క్యాంటీన్ నందు భోజనం వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భోజనం అనంతరం శ్రీనాథ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి బాలాజీ నాయుడు, ఎంపీపీ నాగరాజు యాదవ్, చిట్టి యాదవ్ మండల బిజెపి అధ్యక్షుడు, ధనుంజయ నాయుడు ,ఏ ఎల్ పురం సర్పంచి గుర్రప్ప నాయుడు, కిట్టు, జయరాం, ఆనంద్. తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సొంత నిధులతో చెరువు కట్ట పనులు

**ప్రమాదకరమైన చెరువు కట్టకు మరమ్మత్తులు**

**అధికారుల సూచన మేరకు జరుగుతున్న పనులు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న చెంబేడు చెరువుకట్ట గతంలో పడిన వరదలకు తీవ్రంగా కోతలకు గురై చెరువు కట్ట అస్తవ్యస్తంగా తయారైంది. గత ప్రభు త్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెంబేడు చెరువును రిజర్వాయర్ చేస్తానని హామీలు ఇచ్చిన నేడు ప్రభుత్వం మారడంతో ఇచ్చిన హామీను నెరవేర్చలేకపోయారు. దీంతో గ్రామంలో ఉన్న రైతులు తమ సొంత నిధుల ఖర్చులతో చెరువు కట్టకు అధికారుల సూచనల మేరకు మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ చెంబేడు చెరువు ద్వారా 14 గ్రామాలకు సాగునీరు అందుతుంది. గతంలో వచ్చిన భారీ వర్షానికి చెరువు కట్ట పూర్తిగా దెబ్బతిని ఉండగా ఈ ఏడాది వర్షాకాలం ఆరంభం కాకముందే రైతులు ముందస్తు చర్యలు తీసుకొని గ్రామానికి తీవ్రనష్టం జరగకుండా చెరువు కట్టకు మరమ్మతులు చేస్తున్నారు. ఈ చెరువు విస్తీర్ణం 1100ఎకరాలు. ఈ చెరువు ద్వారా ఎగవతాగేలి,శిరసనంబేడు, సీన్‌పేట తదితర గ్రామాలకు సాగునీరు అందుతుంది. 14గ్రామాలకు చెందిన రైతులు సాగునీరు కోసం చెంబేడు చెరువును నమ్ముకుని ఉంటే గత ప్రభుత్వం చెరువుమరమ్మత్తులకు శాశ్వత నిధులు విడుదల చేయడంలో విఫలమైంది. చెంబేడు చెరువుకట్ట ఒక కిలోమీటర్ వరకు పూర్తిగా ధ్వంసం కావడంతో రైతులు మరమ్మతులు చేస్తున్నారు. ఇరిగేషన్ ఏఈ మహేష్ చెరుకట్టపై జరుగు తున్న పనులను వారు పరిశీలించారు. ఆయన వెంట తెలుగు దేశంపార్టీ మండల అధ్యక్షులు సంచికిష్టయ్య యాదవ్, రైతులు మల్లికార్జున్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, నాగార్జున, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు విద్య కమిటీ చైర్మన్ గిరిధాదవ్, బాలాజీ, సిద్దలయ్యనాయుడు పాల్గొన్నారు.



# హెూంగార్డుల సంక్షేమానికి పెద్దపీట

**- ఏడుగురు హెూంగార్డులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.4,999ల చొప్పున రూ.34,993ల మంజూరు**

**- చెక్కులను హెూంగార్డులకు అందజేసి, దన్నుగా నిలబడి ఆర్థిక చేయూత ఇచ్చిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఏడుగురు హెూంగార్డులు ఇటీవల అనారోగ్య కారణాలతో వైద్య ఖర్చుల నిమిత్తం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి వైద్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి రూ.4,999ల చొప్పున జిల్లా హెూంగార్డు వెల్ఫేర్ ఫండ్ నుంచి మంజూరు చేసి, రూ.34,993ల చెక్కులను మంగళవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్. హెూంగార్డులకు అందజేశారు. అనునిత్యం కింది స్థాయిలో విధులు నిర్వర్తించే హెూంగార్డుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేయుటకు ముందు ఉంటానని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెూంగార్డులకు భరోసానిచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కులను అందుకున్న హెూంగార్డులు స్పందిస్తూ తమ సంక్షేమం కోసం నిరంతరం పరితపించే జిల్లా ఎస్పీకి కృతజ్ఞులై ఉంటామన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీస్ శాఖ ఉన్నతికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, పరిపాలన హెూంగార్డ్స్ డిఎస్పి చిరంజీవి, హెూంగార్డ్స్ ఆర్ఐ పోతల రాజు, హెడ్ కానిస్టేబుల్ ప్రేమానంద, హెచ్-1 క్లర్క్ అనుదీప్, హెూంగార్డులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత రోగాలను నివారించవచ్చు

## - జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్




**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ద్వారా పలు రోగాలను నివారించవచ్చని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్యాధికారులతో కలిసి ప్రపంచ దోమల దినోత్సవ బ్యానర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతాయని, ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. 2024 థీమ్, “మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయడం”, మలేరియాను పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుందనీ అన్నారు. మలేరియా వ్యాధి వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మన దేశంలో మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో మలేరియా ఎక్కువగా సంభవిస్తున్నందున ఈ రోజున మనం ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రభుత్వం ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా దోమలను నివారించే చర్యలు చేపట్టాలని, ప్రజలకు వాటి గురించి అవగాహన కలిగించాలని అధికారులకు సూచించిందని అన్నారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఇళ్లలోని టైర్లలో ఫ్రిడ్జ్ లో కూలర్ వంటి వాటిలో నీటిని నిల్వ ఉంచకుండా, ఇంటి బయట కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా మునిసిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. లేదంటే నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా వృద్ధి చెందుతుందని అన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో దోమల సంఖ్య పెరగకుండా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను గ్రహించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జ్వరం రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా వచ్చినచో నిర్లక్ష్యం చేయకుండా రక్త పరీక్షలను చేయించుకుని వైద్యులను సంప్రదించాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. చికిత్స కు సంబంధించిన మందులు అన్నీ కూడా సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులకు, అధికారులకు సూచించారు. మలేరియా కు సంబంధించినటువంటి మందులన్నీ కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈరోజున మనం మలేరియా డే, ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్లో అతిసార ప్రబలుతుందని ప్రజలు వేడి చేసిన నీటిని తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా వంటగదిలలో పరిశుభ్రతను పాటించాలని దీనిపై వారిలో అవగాహనను పెంచాలని అధికారులకు సూచించారు. మలమూత్ర విసర్జనల అనంతరం చేతులను పరిశుభ్రపరచుకోవడం, ఆరుబయట మల మూత్ర విసర్జన చేయరాదని వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకుంటే డయేరియా నుండి దూరంగా ఉండవచ్చని తెలిపారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను, గురుకుల పాఠశాలలను, ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలను తనిఖీ చేయమని అధికారులకు సూచించి ఒక దఫా తనిఖీలు చేపట్టడం జరిగిందనీ, విద్యార్థులు ఎటువంటి అస్వస్థతకు గురి కాకుండ శుభ్రమైన ఆహారం, మంచినీరు సౌకర్యం కల్పించేలా తగు వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అనకా పల్లి నందు ఈ మధ్య జరిగిన ఘటన నేపథ్యంలో మరొక మారు అన్ని సంక్షేమ వసతి గృహాలను గురుకుల పాఠశాలలను, బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసి అనుమతి లేని కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీహరి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సంధ్యా రాణి, వైద్యాధికారులు ఆశాలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

**పుత్తూరు , మేజర్ న్యూస్:** పుత్తూరులో ఈ నెల 16, 17, 18 తేదిల్లో మూడు రోజులు జిల్లా చీఫ్ కమిషనర్ స్కౌట్స్ అండ్ గైడ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ఆదేశాలు మేరకు శ్రీ ద్రౌపతి దేవి బ్రహ్మోత్సవాలలో విశిష్ట సేవలతో 320 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను ఆలయ అధికారులతో పాటు పోలీస్ శాఖకు సంబంధించిన ఎస్సై వెంకట మోహన్ కృష్ణ, అధికారులు విద్యార్థుల యొక్క స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల యొక్క సేవలను గుర్తించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.వారి సేవలను ప్రశంసనీయమని, విద్యార్థి దశ నుండే ఓర్పు, సహనాన్ని, ధైర్యసహసాన్ని సేవాభావాన్ని అలవర్చుకోవడం ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందడం, స్కౌట్స్ అండ్ గైడ్స్ లోనే ఉంటుందని వీరికి ప్రశంసా పత్రాలను అందిస్తానని ఆలయ చైర్మన్ అభినందిస్తూ తెలియజేశారు.ఆ తరువాత పుత్తూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అభినందిస్తూ విద్యార్థులను వారి యొక్క సేవలను అభినందిస్తూ వీరి సేవలు చాలా విలువైనది వీరి యొక్క ధైర్య సాహసాలు సేవా సమాజ సేవ చిన్నతనం నుండే రావడం అలవర్చుకోవడం చాలా గొప్ప అయిన విషయంగా ఆయన తెలియజేశారు. ఈ ఉత్సవాల్లో మూడు రోజులు పాటు వారు చేసిన సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయన్నారు. అర్జునుడు తపస్సుకి చుట్టూ స్కౌట్స్ అండ్ గైడ్స్ బందోబస్తు చేయడం, రెండో రోజు రథోత్సవానికి ఇరువైపులా భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ ఎటువంటి ఆటంకాలు, త్రోపులాటలు లేకుండా చూడటం, అదేవిధంగా మూడో రోజు అగ్నిగుండ ప్రవేశంలో ఆలయ క్యూలైన్లను సరైన మార్గంలో పంపించడం, భక్తులకు నీళ్ల ప్యాకెట్లను అందించడంవంటి విశిష్ట సేవలను అందించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిరపతి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ స్కౌట్స్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ గోపి ,శివ, భూపతి, జయదేవ్, నరసింహులు,, నాగేంద్ర . గైడ్ కెప్టెన్ సుజాత ,సునీత నాగరత్నం ,రెడ్డి రాణి, రాధిక , మోహన అరుణ , జయప్రద, రోవర్ లీడర్ మూర్తి, భాను, రేంజర్ లీడర్ భువనేశ్వరి, మేఘన, సంగీత, శైలజ, హేమలత ,యువ శ్రీ , గొల్లపల్లి రాజా పాల్యం రాచపాలెం ఎస్బిఐ పురం నారాయణ వనం గేట్ పుత్తూరు గర్ల్స్ హై స్కూల్ తదితర జడ్పీ హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 10 మందికి జరిమానా

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యంతాగి వాహనాలు నడుపుతూ 10 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈరోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్, ఉమా దేవి, వాహన దారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.లక్ష జరిమానా విధించారు. ఈ 9 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యంతాగి వాహనాలు నడిపిన 261 మందికి సుమారు 19.9 లక్షల రూపాయల జరిమానా విధించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది. మధ్యం తాగిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 కింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000 జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ.15,000, లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని, వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కోరారు.

# రైతులతో కలెక్టర్ ముఖాముఖి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆర్‌కెవిబి పేట పంచాయతీ రాజుల కండ్రిగ గ్రామం తెలుగు రైతు పార్లమెంటరీ అధ్యక్షుడు నగలపాటి నాగేశ్వర రాజు ఇంటి వద్ద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఈ సందర్భంగా విద్యుత్ సర్వీసులు సంబంధించి, పేదల ఇళ్ల పట్టాలు, మామిడి రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగం తదితర రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.



# నగిరి అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే భాను ప్రకాష్ చర్చ

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** నగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



# అసంపూర్తిగా ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో గతంలో ప్రభుత్వం జగనన్న గృహ కల్పన కింద మంజూరైన అసంపూర్తిగా ఉన్న గృహాలను వెంటనే పూజ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు, పాత గుంట రోడ్డు వద్ద నిర్మించిన గృహాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందన్నారు. గృహాలను వెంటనే పూజ చేయాలి అన్నారు. కాలనీలకు కావాల్సిన మౌలికోస్తులు అన్ని కల్పించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి మౌలికస్తులు కల్పిస్తామన్నారు. త్రాగునీరు విద్యుత్ సౌకర్యం రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజా సమస్యలపై మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పద్మసరస్సు లే ఔట్ మరియు పచ్చికాపల్లం లే ఔట్ లను తనిఖీ చేశారు. క్రొత్త కాలనీలలో రోడ్లు, డ్రైన్లు మంజూరు చేస్తామన్నారు.ఇండ్లు పెండింగ్లో ఉన్న వారికి అదనంగా రుణాలు, ఉచితంగా ఇసుక మంజూరు చేయిస్తామన్నారు. తదుపరి ఆర్‌కెవిబి.పేట గ్రామ సచివాలయం తనిఖీ చేశారు. పలు సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి, ఆర్డబ్ల్యూ ఎస్ డీఈ శైలజ, తాసిల్దార్ గుణవతి, ఏవో హేమలత, గృహ నిర్మాణ శాఖ ఏఈ యోగేంద్రనాయుడు, ఈవో మణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్, ఎంసిఓ ఏకాంబర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.





# మలేరియా రహిత సమాజానికి సమష్టిగా కృషి చేద్దాం

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మలేరియా రహిత సమాజానికి అందరూ సమిష్టి గా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి పేర్కొన్నారు. మంగళవారం నగరం లోని స్థానిక సంజయ్ గాంధీ నగర్ కాలనీలోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ప్రాంగణము నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ .ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా చిత్తూరు పట్టణము, సంజయ్ గాంధీ నగర్ కాలనీ లోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ప్రాంగణము నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ .ప్రభావతి దేవి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ 1897 సంవత్సరం ఆగస్టు 20న కనుగొన్నారని ఆయన కృషి ఫలితముగా మలేరియా వ్యాధిని నిర్మూలించేందుకు అవకాశము కలిగిందని ఆయనను సంస్కరించుకొనుటము, మలేరియా వ్యాధి పట్ల ప్రజల భాగస్వామ్యం కావాలని ప్రజలను అప్రమత్తం చేయడం ముఖ్య ఉద్దేశం అన్నారు. తదనంతరం పురవీధుల యందు ర్యాలీని నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు. ర్యాలీ లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ దోమలు పుట్టే ప్రదేశాలు, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు, దోమలు వల్ల వచ్చు వ్యాధులు ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో విద్యార్థులు ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అనిల్ కుమార్ నాయక్, డిస్టిక్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్, లెప్రసీ వైద్యాధికారిని, కళాశాల ప్రిన్సిపల్ లో సహాయ మలేరియా అధికారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి, ఎంపీ హెచ్ఎస్, ఎంపిహెచ్ఎ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఏంలు, ఆశలు మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల వాహనాలకు భద్రత ఎక్కడ?

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ద్విచక్ర వాహనాలకు రక్షణ కరవైంది. ఆలయ నాలుగవ గోపురం వద్ద సన్నిధి వీధిలో దేవస్థానం సిబ్బంది ద్విచక్ర వాహనాలకు షెడ్లను నిర్మించారు. కార్యాలయం వద్దకు ద్విచక్ర వాహనాలను నిషేధించడంతో సిబ్బందితో పాటు భక్తులు కూడా వాహనాలను నిలుపుతున్నారు. అయితే వాహనాలు చోరీకి గురవుతున్నాయి. అంతేగాకుండా కార్లను కూడా అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. కార్లు పార్కింగ్ చేయడానికి కొంత స్థలం ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనాల స్థలంలో కూడా కార్లను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. టూరిస్ట్ బస్టాండ్లో కార్లను పార్కింగ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే మంచిది. 4వ గేటు వద్ద విధి నిర్వహణలో ఉంటున్న హోంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది కార్ల యజమానులకు, డ్రైవర్లకు అవగాహన కల్పిస్తే దూరంగా పార్కింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. అంతేగాకుండా దేవస్థానం వారు షెడ్ల వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తే చోరీలు జరగకుండా ఉంటాయని వాహన దారులు తెలిపారు.



# వైద్యుల పోరాటానికి కదిలిన విద్యార్థి లోకం

**- సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకోరావాలి - ఎస్ఎఫ్ఐ, ఐద్వా**
**- మహిళలకు, వైద్య సిబ్బందికు పట్టిష్టమైన భద్రత కల్పించాలి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం కు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి 600 మంది విద్యార్థులతో కళ్ళకు రిబ్బన్స్ కట్టుకొని న్యాయం కోసం మేము సైతం అంటూ కళాశాల నుంచి అన్నారవ్ సర్కిల్, ఇస్కాన్ టెంపుల్ పైగా రూయ హస్పటల్ లో జూనియర్ డాక్టర్స్ పోరాటానికి మద్దత్తు మద్దత్తు పలికారు. దేశంలో గత 10 రోజుల నుంచి పెద్ద ఎత్తున మహిళల రక్షణ కోసం విద్యార్థులు, యువత రోడ్లపై వచ్చి నిన్నదిస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ కూడా అన్ని విశ్వవిద్యాలయాలలో, కళాశాల లో పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో భాగస్వాములుగా విద్యార్థులను చేస్తున్నామని చెప్పారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ మెడికల్ విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి మాట్లాడుతూ అత్యాచారాలు రోజు రోజుకి పెరుగుతున్నాయి కానీ శిక్షలు పెరగడం లేదని, చట్టాలు - చుట్టాలు గా మార్చుకొని విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్, పోర్న్ సైట్స్ మత్తులో యువత అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, తక్షణమే మద్యం, డ్రగ్స్ ను బ్యాన్ చేయాలనీ విద్యార్థి, యువత జీవితాలు కాపాడాలని కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర మాట్లాడుతూ యువత దేశాన్ని నిర్మించే శక్తులు గా కాకుండా నేడు చెడు వ్యసానాలకు గురి అయి ఇలా అఘాత్యాలకి పాల్పడటం దుర్మార్గమైన అంశం అని, అత్యాచారం కు పాల్పడిన నిండుతులను ఎలాంటి పక్షపాతం లేకుండా శిక్షించాలని, కేంద్ర, రాష్ట్ర ల నిర్లక్ష్యం వీడి తక్షణమే పార్లమెంట్‌లో మహిళ భద్రత, వైద్య సిబ్బంది భద్రత పై చర్చ జరిపి పట్టిష్టమైన భద్రత కల్పించేలా చర్యలు తీసుకువాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా అధ్యక్షులు జయంతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, జిల్లా నాయకులు రవీంద్ర, గణేష్ నాయకులు హర్షద్, లోకేష్, రవి, హరీష్, పాలిటెక్నిక్ కళాశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# స్థానికంగా చదువుకుని ఉన్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పనకు కృషి

## - తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాని కంగా ఉన్న యువతి యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంచే ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టాలని, పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటే శ్వర్లు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి నూతన పాలసీ స్పీడ్ డూయింగ్ బిజినెస్ ప్రశంసనీయమని, కార్బన్ ఉద్గారాలు తగ్గించడానికి ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సాహాలు కావాలని ఈసీఎల్ ఎండి సురేష్ కండెవాల్ కోరారు. శ్రీకాళహస్తి ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా వివిధ రంగాల్లో ప్రజలు చూపిన విద్యార్థులు మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. శ్రీకాళహస్తి పారిశ్రామిక వాడల్లోని ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీలో సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలకు తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. పంపిణీ చేపట్టిన వివిధ సామాజిక కార్యక్రమాలను ఫోటో ఎగ్జిబిషన్ ను కలెక్టర్ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంపెనీ తరఫున నిర్వహించిన కంప్యూటర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. అలాగే ఫ్యాషన్ డిజైన్ టైలరింగ్ ప్రోగ్రాంలో ప్రతిభ చూపిన మహిళలకు ప్రోత్సాహం బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ ఖండే వాల్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన



కార్యక్రమాలు వివరిస్తూ ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సహిస్తే కార్బన్ ఉద్గరాలు తగ్గించి పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ముఖ్యమంత్రి నూతనంగా పారిశ్రామిక పాలసీ స్పీడ్ డూయింగ్ బిజినెస్ అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయా పరిశ్రమల పరిధిలోని యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చేయాలని లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు అన్నారు. ఆయా కంపెనీలు తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటా సర్వే చేపట్టి యువతలోని స్కిల్స్ గుర్తించి వారికి తగిన శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పొందేలా చేయాలన్నారు. అలాగే పరిశ్రమలు తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నూతనంగా తీసుకువచ్చిన నాలుగు అంశాలు అయినా పబ్లిక్ ప్రైవేట్ ప్రజల సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. తద్వారా జీవనోపాధి అవకాశాలు పెంపొందిస్తూ గ్రామాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి జరగాలన్నారు. విదేశాల్లోనూ ప్రస్తుతం పదో తరగతి పైన చదివిన విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించి తగిన విధంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తున్నారని ఆ దిశగా మనం కూడా నడవాల్సిన అవసరాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు దొరై రా జ్, ఆర్డీవో రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్నవారు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు అందించాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో మంగళవారం కుప్పంలో స్కాన్ సెంటర్‌లు, ఆర్ఎంపి, రిజిస్ట్రేషన్ లేని క్లినిక్స్ ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు టీం ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ లేని క్లినిక్స్ అన్నీ కూడా మూసివేయాలని ఆదేశించారు. ప్రజలకు చేయాల్సిన వైద్య సేవలు క్వాలిఫైడ్ అర్హత ఉన్న డాక్టర్స్ మాత్రమే చేయాలని, ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు విపులంగా అవగాహన చేయాలని తెలిపారు.



## 298 పశువులకు టీకాలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గ్రామపంచాయతీలలో గాలి కుంటి వ్యాధి టీకాల కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమైనాయి. పట్టణంలోని 1,2 వార్డులో గూడూరు మండలంలోని కొండాగుంట,చెన్నూరు,తిప్పవరప్పాడు గ్రామాల్లో 298 పశువులకు టీకాలు ఈ గ్రామ సభ ద్వారా వేశారు. ఈ కార్యక్రమంలో కొండాగుంట గ్రామ సర్పంచి,శ్రీనివాసులరెడ్డి, పశుసంవర్ధక సహాయకులు, డాక్టర్ సురేష్ సహాయ సంచాలకులు, ప్రాంతీయ పశు వైద్యశాల- సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివి రమణ కుమార్‌ను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూల మాల వేసి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం గూడూరు డివిజన్ పరిధిలో సమస్య లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లా డుతూ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో కలిసి ఫ్రెండ్లీ పోలీసులుగా ఉంటామని సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. డిఎస్పీ ని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు దువ్వూరు గిరీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పాదర్తి కోటారెడ్డి, గూడూరు అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు తో బిజెపి నేతలు



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడు పేట నూతన డిఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన చెంచు బాబును నాయుడుపేటకు చెం దిన బిజెపి నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్ , బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పాల సుబ్రహ్మణ్యం లు డీఎస్పీ చెంచు బాబుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం బిజెపి నేత బొల్లకాయల విజయభాస్కర్ డీఎస్పీ చెంచు బాబు తో సుమారు 20 సంవత్సరాల సుదీర్ఘ పరిచయాన్ని గుర్తు చేసుకుంటూ డీఎస్పీ తో చర్చిం చారు. వారి వెంట అశోక్ యనమల తదితరులు ఉన్నారు.

## మెగా కంపెనీ టిప్పర్లను అడ్డుకున్న ప్రజలు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలో మంగళవారం మెగా కంపెనీ టిప్పర్లను గ్రామ ప్రజలు అడ్డుకున్నారు.అధికమైన లోడుతో రోడ్డులపై లారీలు వెళ్లడంతో దుమ్ము, ధూళీ అధికంగా లేవడంతో రోడ్డు పై వెళ్లే వాహనదారులకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం వలన ప్రజలు అడ్డుకోవడం జరిగింది.ఇటీవల రోడ్డుకు మరమ్మతులు అంటూ రోడ్డు పై లావు కంకరను పోయడంతో లారీల అధిక వేగానికి రాళ్లు పాదచారులకు తగిలే ప్రమాదం ఉందని, కంకర వేసిన దగ్గర తారు లాంటి వాటిని ఉపయోగించి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు వాపోతున్నారు.అ యితే మెగా కంపెనీ సిబ్బందితో మాట్లాడగా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపినట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు కుమారి సాయిబాబ తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను కాపాడేందుకు భారత్ బంద్



**తిరుపతి, రెవెన్యూ, మేజర్ న్యూస్:** మాయావతి ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ సబ్ కేటగరైజేషన్ నిరంతరం వ్యతిరేకిస్తున్నారు. ప్రత్యేక సభను పిలిచి నిర్ణయాన్ని మార్చుకోవాలని డిమాండ్ వచ్చింది. ఈ విషయంపై బిజెపి కాంగ్రెస్ నిరంతర మౌనం, గౌరవప్రదంగా బెహన్ కుమారి మాయావతి తన పాతవైఖరికి తిరిగి రావడం చూసి ప్రతిపక్షాలన్నీ మతిపోయాయి. మాయావతి పిలుపుమేరకుబంద్ ని విజయవంతం చేయాలని పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం బీఎస్పీ పార్టీఇన్చార్జ్, కానిపాకం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైద్యురాలి హత్యాచార నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** గూడూరులోరైల్వే స్టేషన్ నుండి మార్కెట్ వరకు పిడిఎస్‌యు ఆధ్వర్యంలో 200 మంది మెడికల్ అమ్మాయిలతో ర్యాలీ నిర్వహించారు. పిడిఎస్యు రాష్ట్ర ఉప అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది ఇన్ని మహిళా చట్టాలు వచ్చినా దేశంలో అరవై మంది పైన అత్యాచారలో హత్యలు జరుగుతున్నాయి అందులో భాగంగానే కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై గ్యాంగ్ రేప్ చేసి హత్య చేశారు ఇంత ఘోరానికి పాల్పడిన హంతకులను బహిరంగ ఉరితీయాలని పిడిఎస్‌యు డిమాండ్ చేస్తుంది హాస్పటలో జరిగిన ఘటనపై సమగ్రత జరపకుండా అంతకులు కి ఇంతకులకి మెంటల్ అని సైకో అని సోకులు చెప్తున్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోని జూనియర్ డాక్టర్ పై గ్యాంగ్ రేప్ జరిపిన అంతకలను ఎన్కౌంటర్ చేయాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పిడిఎస్యుగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో



గూడూరు డివిజన్ ఇంచార్జ్ పి.చరణ్ పి. ప్రసాద్, టౌన్ నాయకులూ పి వెంకటేశ్వర్లు నాగూర్. హరి ప్రసాద్. దాదాపు జూనియర్ డాక్టర్లు స్టాపు నర్సులు 200 మంది పాల్గొన్నారు.

## ఆర్సిపురం సింగల్ వీండో కార్యాలయం తనిఖీ



**రామచంద్రపురం మేజర్ న్యూస్:** మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని మంగళవారం డిసిసిబి జనరల్ మేనేజర్ లిల్లీ తనిఖీ చేశారు ఈ క్రమంలోనే ఖాతాదారుల , రైతుల కేవైసీ ఆన్లైన్ నమోదు చేసిన వివరాలపై ఆరా తీశారు, అలాగే కేవైసీ కంప్యూటర్ చేయు విధానాన్ని పరిశీలించారు, అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో సీఈఓ కన్నయ్య ప్రతినిధి ప్రవీణ్ డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ శశికిరణ్ సూపర్వైజర్ జయ శేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకు చట్టాలపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి న్యాయ మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టెంబేడు మండలం బసాయపాలెం గ్రామంలో ప్రత్యేక ప్రతిభావంతుల పాఠశాలలో ఉన్న ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు దివ్యాంగులకు పాఠశాలలో ఉపాధ్యాయులు వసతులు కల్పిస్తుందో శ్రీకాళహస్తి న్యాయవాదులు పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి వారికి ఎటువంటి సహాయాలు కావాలన్నా శ్రీకాళహస్తి కోర్టు సముదాయంలో మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవాలను అందించే విధంగా కార్యాచరణ చేపట్టమన్నారు కాబట్టి ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా వారు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రతిభావంతులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గుమ్మల్ల రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య. జూనియర్ న్యాయవాదులు దేవి. సింధు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారమ్మకు ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు, తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బడుగుమాకులపల్లి గ్రామంలో మంగళవారం మండల పశు వైద్య అధికారి సయ్యద్ చాహతుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య ప్రత్యేక శిబిరంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. మండలంలోని ప్రతి పాడి రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా ముందస్తు రక్షణ కోసం టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యశాల సిబ్బంది,కెనమాకులపల్లి సర్పంచ్ ఎ.వి.జయరాం, రమేష్,గడ్డూరు రమేష్, శేఖర్ మరియు కొలువురు నాయకులు స్థానిక పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ భత్తయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ జన్మదినం వేడుకలు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం డాక్టర్ బత్తయ్య నాయుడు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారన్నారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక రాస్ వృద్ధాశ్రమం వృద్ధులకు డీఎం పురం పంచాయతీ కార్వాటి కండ్రిగ గ్రామం నుండి కీర్తిశేషులు ఎం.పట్టాభి యాదవ్ 11వ వర్ధంతి సందర్భంగా అతని కుమార్తెలు శైలజ, కీర్తి అల్లుడు ఎం.కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానము పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని వృద్ధాశ్రమం నందు జరుపుతామని వృద్ధాశ్రమ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని కిషోర్ యాదవ్ తెలిపారు.

## ఎయిడ్స్ పై అవగాహన



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా స్టెప్స్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా అవగాహన కార్యక్రమం తొట్టంబేడు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ అవ గాహన కార్యక్రమంలో స్టెప్స్ సంస్థ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ ఎలా వస్తుంది, హెచ్ఐవి రాకుండా ఎలాంటి జాగ్ర త్తలు తీసుకోవాలి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హై స్కూల్ హెడ్ మాస్టర్ సంభందం. సిబ్బంది. హై స్కూల్ విద్యార్థులు. దేవేంద్ర, తొట్టంబేడు ప్రాథమిక సంస్థ ఏఎన్ఎం. వరలక్ష్మి, ఆశా వర్కర్ భారతి పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నుబోలు జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నాత పాఠశాలకు కంప్యూటర్ బహుకరించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గూడూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండి శ్రీధర్ రెడ్డి ప్రసంగస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత కుమారి విజ్ఞప్తి కి స్పందించి సహాయం చేసినట్లు తెలిపారు. ప్రజా పరిషత్ బాలికల ఉన్నాత పాఠశాల కు కంప్యూటర్ సిస్టమ్ బహుకరించిన రోటేరియన్ శివరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటేరియన్ బి దశరథరామి రెడ్డి ప్రసంగిస్తు 2022-23 అధ్యక్షుడు కిరణ్ చక్రవర్తి వున్నప్పుడు నీటి మోటార్ నీటి గ్లాసులు విద్యుత్ గంట లెజెండ్స్ సహాయం చేసాము అని గుర్తు చేసారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.జి.నాయుడు, రోటేరియన్ రవీంద్ర రెడ్డి, వి శివరామి రెడ్డి, రాంప్రసాద్, బలరాం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్రప్ప స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కిచ్చ మనాయుడు పల్లి గ్రామములో వెలసి ఉన్న శ్రీ గుర్రప్ప స్వామికి మంగళవారం విశేష పూజలు చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి హారతులు ఇచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గుర్రప్ప స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాకులు గురుమూర్తి నాయుడు, నాద ముని నాయుడులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## గోల్డ్ మెడల్ సాదించి విద్యార్థినికి ప్రోత్సాహం



కుప్పం, మేజర్‌న్యూస్: గుజరాత్‌లో జరిగిన నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్న కుప్పం మండలం, వసనాడు హైస్కూల్ విద్యార్థిని అర్చన హైజంప్‌లో రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాదించి సంధర్బంగా టీడీపీ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ విద్యార్థినిను సన్మానిస్తూ, ప్రోత్సహిస్తూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందించారు.

## భారత్ బందును విజయవంతం చేయాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అసంబద్ధమని సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేయాలని జాతీయ నాయకుల పిలుపుమేరకు బుధవారం కార్వేటినగరం మండల కేంద్రంలో తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు చలపతి రావు పిలుపునిచ్చారు. ఈ బందుకు నిరుద్యోగ యువకులు, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సోదరులు వివిధ రాజకీయ నాయకులు ప్రతి ఒక్క దళిత సోదరుడు ఇందులో పాల్గొని బందును విజయవంతం చేయాలని ప్రజలందరూ మా న్యాయమైన డిమాండ్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం దొరబాబు, కిరణ్ కుమార్, ఏకాంబరం, ఆదాం సుందర్ రాజ్, చరణ్, ప్రవీణ్, నరేష్, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట డిఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** క్రొత్తగా నియమితులైన స్థానిక రేణిగుంట డిఎస్పి వెంకటాద్రిని మంగళవారం పలువురు ప్రముఖులు ఆయనకి పుష్పగుచ్ఛాన్ని బహుకరించి అభినందించారు. కడప జిల్లా నుంచి కె రాజరత్నం ఐజగ్, అనంతపూర్ జిల్లా నుండి ప్రముఖ కాంట్రాక్టర్ కే శంకరయ్య, బెంగళూరు నుండి ప్రముఖ బిల్డర్ ఎస్ రవీంద్రారెడ్డి, తిరుపతి జిల్లా నర్సింగ్ కాలేజీల అధ్యక్షులు వై ప్రవీణ్ తదితరులు ఆయన గతంలో పని చేసిన ప్రదేశాలలో చేసిన సేవలను కొనియాడారు. డిఎస్పి వెంకటాద్రి స్పందిస్తూ నిజంగా గతంలో పనిచేసిన ప్రదేశాలలోని ప్రముఖులు గుర్తుపెట్టుకుని తిరిగి ఇక్కడికి వచ్చే అవతందించడం ఆయన భాగ్యం ఉన్నారు అలాగే ప్రస్తుతం నియమించిన ప్రదేశంలో శాంతి భద్రతలు కాపాడుతానని మరింత బాధ్యతతో పని చేస్తానని అన్నారు.



## రేణిగుంట డీఎస్పీని కలిసిన దళిత నాయకులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రేణిగుంట డిఎస్పీ వెంకటాద్రి నీ కలసి సాలువ బొకేలతో సన్మానించడం అలాగే దళితులకు జరుగుతున్న అన్యాయాలను, దాడులను, జరగకుండా న్యాయం జరగాలని డిఎస్పి కోరడం జరిగింది. డీఎస్పీ తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు. డీఎస్పీని కలిసిన వారుఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి , కాన్జాక్షి కుమార్, ముని రాజా, భాస్కర్ కలవడం జరిగింది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

**- వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గోపి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నాలుగు మాడవీధులలో మంగళవారం వన్వే విధానంపై వాహన దారులకు వన్ టౌన్ సిఐ గోపి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ వేలో వాహనాలు పోనీకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణంలో నేడు వన్ వే విధానాన్ని నిర్వహిస్తున్నామన్నారు, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలంటూ వాహనదాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసు నమోదు చేసి ఆర్డిఓ ఆఫీస్ కి అప్పుజప్తామని తెలియజేశారు. వన్ వే నిబంధనలు పాటించడం వల్ల శ్రీ కాళహస్తి దేవస్థానంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వన్ వే విధానంతో శ్రీ కాళహస్తి దేవస్థానాన్ని చేరుకోవచ్చు అన్నారు, వన్ వేలో నడిపితే వాహనాలు ఎదురెదురుపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు, కాబట్టి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించవలసిందిగా ప్రజలను కోరారు.



## 23 నుంచి గ్రామ సభలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలం లోని 19 గ్రామ పంచాయతీల్లో ఈనెల 23 నుంచి ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో పనులు చేయుటకు గుర్తించిన పనులను ఈ గ్రామ సభ ద్వారా ఆమోదం పొందేందుకు ఈ గ్రామ సభ నిర్వహిస్తారని ఎంపీడీవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో mgnregs ద్వారా వేతన దారుల హక్కులు, పొందు లబ్ది పై అవగాహన కల్పిస్తారని, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధి హామీ వేతన దారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన అంబేద్కర్ భవన్ కమిటీ నాయకులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** అంబేద్కర్ విదేశీ విద్యకు2019-2020వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్ టి, బీసీ మైనారిటీలు విదేశాలలో చదువుకుంటున్న అంబేద్కర్ విదేశీ విద్యకు స్కాలర్షిప్లు కోసం ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూకాళ్లు అరిగేలా తిరిగి తిరిగి అలసిపోయాం



అని మంత్రికి విన్నవించుకున్నారు.పిల్లల పైన ఏమాత్రం దయ లేకుండా ఆఫీసుల చుట్టూతిప్పుకుంటూ పిల్లలు విదేశాల్లో ఎంబీబీఎస్. ఎమ్మెస్ ఇతర చ దువుల కోసం విదేశాలకు వెళ్లినటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలుపిల్లలకి స్కాలర్ షిప్ లు ఇవ్వలేదు .గత ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి, తెలుగుదేశం పార్టీ మాకు న్యాయం చేస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓటు వేసాము. చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసాము.మా మీద మా పిల్లల మీద దయ చూపి, మాకు తగు న్యాయం చేస్తారని మీకు విన్నవించుకుంటున్నాము. న్యాయం జరుగుతుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిబాల వీరాంజనేయ మన పిల్లలకి స్కాలర్ షిప్ ఇచ్చి న్యాయం చేస్తారని కోరుకుంటున్నాము. విదేశాలలో చదివే పిల్లల తల్లి దండ్రులు చింతమాకుల రెడ్డప్ప, కాణిపాకం రామ్మూర్తి, తెనాలి సురేష్, శ్రీనివాసులు, అహ్మద్ భాష, నాగయ్యఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు.

## రంగస్థలి అవార్డుకు విద్యార్థిని వై.నైషిక ఎంపిక

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక బైరాగిపట్టెడలో వీక్ష ది స్కూల్ విద్యార్థినికి శ్రీ కృష్ణదేవరాయ కళాదర్బార్ వారి ఆధ్వర్యంలో రాయల సీమ రంగస్థలి అవార్డు 2024 ఎంపిక కావడం చాలా సంతోషం అని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.కె.విమల మంగళవారం తెలిపారు. పాఠశాల విద్యతోపాటు సాంస్కృతిక రంగంలో కూడా మా పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం చాలా ఆనందించదగ్గ విషయం అని, చిన్న నాటి నుంచి విద్య, నైతిక విలువలతో పాటు మన భారతదేశం గర్వించదగ్గ వివిధ స్థాయిలలో అవార్డ్స్‌తో పాటు మన సంస్కృతిని పెంపొందించే దిశగా రాణించాలని ఆ పాఠశాల ఛైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు గౌడ్‌తోపాటు పాఠశాల ప్రతినిధులు పాల్గొని నైషికను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సెప్టెంబరు మాసంలో జరిగే బ్రహ్మమొక్కటే - పరబ్రహ్మమొక్కటే బుక్ ఆఫ్ రికార్డ్సలకు కూడా మా పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నమయ్య డాన్స్ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ బాబు తెలిపారు. సెప్టెంబర్ మాసంలో జరిగే జీనియాస్ బుక్ అఫ్ రికార్డ్స్‌కు కూడా ఆర్. కె గ్రూప్ అఫ్ ఇన్సిట్యూటన్స్, అన్నమ్య నాట్య కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ బాబు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



## సైబర్ నేరాలపై పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- శ్రీకాళహస్తి డిఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు ఈజీ మనకి నేడు ప్రజలు అలవాటు పడిపోయి సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతున్నారన్నారు, సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రజలను ప్రలోభాలు పెట్టే విధంగా ఫోన్లు చేసిన ఫోన్లో ఓటీపీ చెప్పవద్దని అన్నారు. మీకు బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము డబ్బులు మీ అకౌంట్లో జమవుతాయి ఓటిపి చెప్పండి అని కాల్ చేసిన వారికి ఓటీపీలు ఆధార్ కార్డు నెంబర్ చెప్పవద్దని అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. పోలీసులు సైతం ఫోన్ చేసి వివరాలు అడిగితే సంబంధిత పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తాము తమ వివరాలు తెలియజేస్తామని చెప్పండి అని ప్రజలకు అవగాహన కల్పించారు ఎవరైనా సైబర్



నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేస్తే వెంటనే వాళ్లకు తగిన విధమైన సహాయకచారులు జరిగే విధంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని తెలియజేశారు.

## కంట తడి పెట్టించిన ద్రౌపతి మానసంరక్షణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** దాయాదులైన అన్నదమ్ముల బిడ్డల మధ్య చిన్న చిన్న విషయాలు ఏవిధంగా పగను పురికొల్పి చివరికి జాతి నాశనానికి దారితీస్తుందో మహాభారతంలో చక్కగా చెప్పబడింది. హోమాలలో తాగిన నెయ్యితో అగ్నిహోత్రుడికి కడుపుబ్బరం ఏర్పడటం, ఆ ఉబ్బరాన్ని తగ్గించుకోవటానికి, దేవేంద్రుని సంరక్షణలో ఉన్న ఖాండవ వనాన్ని కృష్ణార్జునుల సహాయంతో దహించటం అందులో ఉన్న ఓ పక్షి కుటుంబాన్ని అర్జునుడు సంరక్షించటం, ఆ సమయంలో శాపగ్రస్తం నుంచి మయుడు అనే దేవశిల్పి అసలు రూపం పొందటం, తనకు శాప విముక్తి కలిగించిన అర్జునుడికి కృతజ్ఞతగా మయసభ నిర్మించి ఇవ్వటం,ఆ గృహ ప్రవేశానికి కౌరవులను పాండవులు ఆహ్వానించటం,అక్కడ ప్రేమించి భ్రమించి దుర్యోధనుడు కాలుజారి పడటం ద్రౌపది చెలికత్తెలు ఆ దృశ్యాన్ని చూసి నవ్వటం ద్రౌపతే నవ్వినట్లు దుర్యోధనుడు ఆగ్రహించి పాండవుల పైన పగను పెంచుకోవటం,అనంతరం జూదమాడటం,జూదంలో పాండవులు ఓడిపోవడం, ద్రౌపదిని సభకు ఈడ్చుకొని వచ్చి మహామహులంతా చూస్తూ ఉండగా చీరలు లాగటం వంటి సన్నివేశాలను పగటిపూట భాగవతారిణి సీతాలక్ష్మి హరికథ రూపంలో ఆలాపించింది.రాత్రి శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి కిరణ్ కుమార్ అశోక్ ల బృందం మయసభ సన్నివేశం నుంచి ద్రౌపతి మానసంరక్షణ వరకు చక్కగా పాత్రలు ధరించి ఎంతో గాంభీర్యతను చూపుతూ కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. దేవతామూర్తులకు ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ద్రౌపతి మానసంరక్షణ కార్యక్రమానికి ఎన్ ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన ఒట్టికుండ వెంకట్రామా నాయుడు, ఇంద్రమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విజయ భాస్కర్, విమలమ్మ దంపతులు ఉభయ దాతలగా వ్యవహరించారు. మూడు పూటలా అదే గ్రామానికి చెందిన నాదెళ్ల గోవింద స్వామి నాయుడు హేమలత కుటుంబ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ గావించారు. వేలాదిమంది ప్రేక్షకులు ద్రౌపతి మానసంరక్షణ నాటకాన్ని తిలకించడానికి ఆలయానికి చేరుకున్నారు. ధర్మకర్తలు రమేష్ బాబు, రవికుమార్,గ్రామ పెద్దలు అందరూ కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు.యువత ఆలయం వద్ద భక్తుల క్రమబద్ధీకరణకు కృషి చేశారు.



# పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్ళాలి

## తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సామాజిక సేవా అభివృద్ధి కార్యాక్రమాల్లో భాగంగా పరిశ్రమలు 4-పీ నమూనాతో ముందుకెళ్లాలని తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. శ్రీకాళహస్తి ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం నిర్వహించిన వాలిడిక్టోరియస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన ఉచిత టైలరింగ్, ఫ్యాషన్ డిసైనింగ్, కంప్యూటర్ లిట్రసీ విభాగాల్లో శిక్షణ పూర్తిచేసుకుని విజేతలైన మహిళలు, విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు సమీప ప్రాంతాల్లోని యువతలో స్కిల్ డెవలప్మెంట్ పెంచే ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పబ్లిక్, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన పాలసీస్పీడ్ డూయింగ్ బిజినెస్ ప్రశంసనీయమన్నారు. పరిశ్రమల పరిసర ప్రాంతాల్లోని పల్లెలు అభివృద్ధి చెందితేనే ఆ పరిశ్రమలు అసలైన అభివృద్ధి సాధించినట్లని తెలిపారు. ప్రభుత్వ ఒడంబడిక ప్రకారం పరిశ్రమలన్నీ సిఎస్ఆర్ నిధులతో కచ్చితంగా అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లోని డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి వారికి వృత్తి శిక్షణ నైపుణ్యతనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. తద్వారా జీవనోపాధి అవకాశాలు పెంపొందిస్తూ గ్రామాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి జరగుతుందని చెప్పారు. విదేశాల్లోనూ ప్రస్తుతం పదో తరగతి పైన చదివిన విద్యార్థుల్లో సామర్థ్యాలను గుర్తించి తగిన విధంగా నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తున్నారనీ, ఆ దిశగా మనం కూడా నడవాల్సిన అవసరాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. గోశాలకు, సోషల్ ఫారెస్ట్ అభివృద్ధి కోసం అవసరమైన బంజరు భూములను పరిశ్రమకు రెవెన్యూ అధికారులు అందజేయాలని ఆర్డిఓ రవిశంకర్ రెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు దొరై రాజ్, పీఆర్వో అభిషేకం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

## జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో శాంతిభద్రతలు కాపాడడం ప్రథమ కర్తవ్యమని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ముందు




గా ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించి.. పలువురు ఫొటో జర్నలిస్టులను అభినందించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో నిత్యం ప్రముఖుల రాక పోకలు ఉంటాయని..వారందరిని ఫోటోలు తీయడం ఫోటో జర్నలిస్టులకు ఒత్తిడితో కూడుకున్న పని అన్నారు.. అలాగే నగరంలో ఎలాటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన తమ దృష్టికి తీసుకు రావాలని జర్నలిస్టులను కోరారు. ఫోటో జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకు రావాలన్నారు..తిరుపతి జిల్లాలో ఫ్రెండ్లి పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.. తిరుపతి జిల్లా సూర్య ఫోటోగ్రాఫర్ ఎస్పి చేతుల మీదుగా ఎం.ప్రవీణ్ కుమార్ అనంతరం ఫోటో జర్నలిస్టులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు కె.రాధాకృష్ణ కార్యదర్శి ఆర్.లావణ్యకుమార్, కోశాధికారి శివయ్య. ఎలక్ట్రానిక్ మీడియా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్.మురళీకృష్ణ, ఫోటో జర్నలిస్టులు సిహెచ్ కేవీ పూర్ణచంద్ర కుమార్ గోపాలకృష్ణ, భాస్కర్, ప్రసాద్, మోహన్‌కృష్ణ, శ్రీనివాస్, రాధాకృష్ణ, పీటర్ కుమార్, రెడ్డెప్ప, సాయికుమార్ పాల్గొన్నారు.




# తడ బీసీ కాలనీలో చోరీ

## తొమ్మిది సవర్ల బంగారు నగలు, రూ.65వేల నగదు అపహరణ

**తడ, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పక్క వీధి బీసీ కాలనీలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో తొమ్మిదిన్నర సవర బంగారు నగలు, రూ.65వేలు నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనా నీకు గుర్రైనట్లు ఇంటి యజమాని లుక్కు చెంచురత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలు వివరాల మేరకు సోమవారం రాత్రి తన ఇంటికి మొత్తానికి తాళాలు వేసి ఇంటి మిద్ది పైన పడుకొని తెల్లవారుజామున గం .5:45 నిమిషాలకి కిందికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని దొంగలు గ్రిల్స్‌ని, డోర్‌కు ఉన్న తాళాలను పగలగొట్టి కబోర్డ్‌లో ఉన్న బంగారు నగలను, నగదును దొంగిలించుకుని వెళ్ళినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది దీంతో స్పందించిన తడ ఎస్ఐ పి.నరసింహారావు వెంటనే తన సిబ్బందితో హుటా హుటిన అక్కడ చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కుప్పంను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిడమే మా ధ్యేయం



**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం మునిసిపల్ పరిధిలోని స్మశాన వాటికలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఫ్లోర్ లీడర్ దాము, మైనార్టీ నాయకుడు జాకీర్ పర్యటించి, శుభ్రత మంచినీటి వసతి సమస్యలపై పిచ్చి మొక్కలను తొలగించారు. స్పందించిన అధికారులకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కుప్పంను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడమే మా ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంను పటిష్టంగా అమలు చేయాలి

## శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని. ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డివో ఆఫీస్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఆర్డిఓ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులిద్దరు సమానమే అని, ఆడపిల్లల పట్ల వివక్షత ఉండ కూడదు అని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్నికటినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చున్నారు. జిల్లాలో ప్రతి నెల అన్ని స్కానింగ్ కేంద్రాలను డాక్టర్లు తనిఖీలు నిర్వహిం చాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందని అన్నారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ ఇతర మోడీఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ మార్చాలన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ చట్టంను అతిక్రమించిన వారికి రూ.50వేలు జరిమానతో బాటు 3 సంవత్సరాల కఠినమైన శిక్ష ఉంటాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని. సమాచారం 102,104 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టం పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మృధుల, డీఎస్పీ డెమో బాబు నెహ్రూ రెడ్డి, స్థానిక వైద్యులు డాక్టర్ బాలు, డాక్టర్ స్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

విలేఖరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో
తిరుమలలో పనిచేయుటకు
ఉత్సాహవంతులైన యువకులు కావలెను.

తిరుమల ఆర్‌సీ ఇన్‌చార్జ్,
తిరుమల విలేఖరి
ఫోటో గ్రాఫర్

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ కోర్సులు ప్రవేశాలకు దరఖాస్తు

పుత్తూరు, మేజర్‌న్యూస్: పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్ ఏపీఎస్ఎస్ డిస, పిఎంకెవివై సంయుక్త ఆధ్వర్యంలో డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్, సిమ్మింగ్ మిషన్ ఆపరేటర్ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 25వ తేదీ లోపు స్కిల్ హబ్ సెంటర్ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# వైద్యురాలి హత్యాచారాన్ని నిరసిస్తూ ర్యాలీ

### - జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత ని అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా 500 మంది మహిళలతో 100 మీ. పొడవు గల నల్ల జెండాతో 3 కి.మీ.లు బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి వి.యం.సి.సర్కిల్, నాలుగు మాడ వీధుల మీదుగా బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ డాక్టర్ మౌమిత కి సత్వరం న్యాయం చెయ్యాలని, నిందితులను తక్షణమే బహిరంగంగా శిక్షించి ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మహిళలపై అఘాయిత్యాలు రోజరోజుకి పెరిగి పోతున్నాయని, అఘాయిత్యాలు చెయ్యాలని ఆలోచన రావాలంటేనే భయపడే విధంగా బలమైన చట్టాలు తెచ్చి బహిరంగంగా శిక్షలు వెయ్యాలని, ప్రతి సారి అఘాయిత్యాలు జరిగినప్పుడు కొన్ని రోజులు నిరసన చేస్తాం నామ మాత్రంగా అరెస్టులు చేస్తాం కానీ అఘాయిత్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. ఎన్నో విప్లవాత్మక చట్టాలు తెచ్చినా ప్రధాని మహిళలపై అఘాయిత్యాల విషయంలో బలమైన చట్టాలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు గాయత్రి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, శారద, కవిత , పెద్ద ఎత్తున మహిళలు, కాలేజీ విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంపై టిటిడి ప్రాధాన్యం కొనసాగించండి

**గూడూరు, మేజర్ న్యూస్:**గూడూరు నియోజకవర్గం టిటిడిలో అనాదిగా ఉన్న ప్రాధాన్యం కొనసాగించాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ టిటిడి కార్యనిర్వాహణాధికారికి విజ్ఞప్తి చేశారు.



మంగళవారం టిటిడి ఇఒ శ్యామలరావును కలసిన ఎంఎల్ఏ ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు కూడలి అయిన గూడూరు కు దశాబ్దాల క్రితం టిటిడి ప్రత్యేకంగా గుర్తించి ప్రత్యేక ఏర్పాట్లు చేసేదని తెలిపారు. గూడూరులో టిటిడి సేవా కేంద్రం ద్వారా దర్శన టిక్కెట్లు, వసతి సౌకర్యాలు కల్పించేదన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ సౌకర్యాలు నిలిచి పోవడంతో నియోజకవర్గ ప్రజలతోపాటు ఇతర రాష్ట్రల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టిటిడి సేవా కేంద్రం పునరుద్ధరణ చేసి భక్తులకు సేవలు అందుబాటులోకి తీసుకునిరావలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలకు కావలసిన విగ్రహాలను, నూతన దేవాలయాలకు కావల్సిన నిధులను మంజూరు చేయించాలని, నియోజకవర్గం నుండి వచ్చే భక్తులకు దైవదర్శనం మరియు వసతులు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బా రాయుడును మర్యాద పూర్వకంగా కలసి, నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని కోరారు.